SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 187 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 17-10-2026

మేం అడ్డుకుంటే నామినేషన్లు వేసేవారా



- శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం సమయంలో రాజుకున్న రాజకీయ వేడి ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది
- వైసీపీ, కూటమి ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ, తోపులాట చోటుచేసుకున్నాయి.

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపల్ ఎన్నికల మిగతా 2లో

- తెలంగాణ రాష్ట్రానికి సేవ చూసుకునే అవకాశం..
- జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల కోసం జనసేన ప్రచార రథం ప్రారంభం
- 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్'ను జెండా ఊపి ప్రారంభించిన పవన్ కల్యాణ్
- అభ్యర్థి గడల శ్రీనివాసరావు గెలుపునకు పలు సూచనలు
- యువత సమస్యలు తెలుసుకునే వేదికగా ఉండాలని పిలుపు
- తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య కారణాలు తెలంగాణ యువత బలిదానాలు, వారి పోరాటాలు అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పనెండేళ్లు అయితునప్పటికీ ఇంకా ఇక్కడ తీరని కోరికలు, తీరని ఆకాంక్షలు చాలా ఉనాయని జనసేన అధ్యక్షుడు, ఏపీడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారు.
- తెలంగాణ యువత ఆశించింది జనసేన సాధిస్తుందని అనారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల్లో ప్రచారానికి ఉపయోగించే "జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్" ప్రచారం రథంను పవన్ కల్యాణ్ ఇవాళ ప్రారంభించారు.

'చేతులెత్తి అభ్యర్థిస్తునా.. ఒక్క అవకాశం ఇవ్వండి'

తెలంగాణ ఓటర్లకు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి



తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య కారణాలు తెలంగాణ యువత బలిదానాలు, వారి పోరాటాలు అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పనెండేళ్లు అయితునప్పటికీ ఇంకా ఇక్కడ తీరని కోరికలు, తీరని ఆకాంక్షలు చాలా ఉనాయని జనసేన అధ్యక్షుడు, ఏపీడిప్యూటీ సీఎం మిగతా 2లో

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది



- నామినేషన్ల వేళ పుంగనూరులో టెన్షన్.. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య రాళ్ల దాడి
- అన్నమయ్య జిల్లా పుంగనూరులో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ
- నామినేషన్ల ప్రక్రియలో ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో దాడులు

ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచే సత్తా లేక కూటమి నాయకులు తనపై హత్యాయత్నానికి దిగారని వైఎస్సార్ సీపీ పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

బంగ్లాదేశ్ తరహాలో భారత్‌లో పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయతం

- భారత్‌లో బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్, దాని రాజకీయ మిత్రపక్షాలు ప్రయతిస్తునాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.
- ప్రజాస్వామ్యాని కాపాడుతునామనే పేరుతో రాజకీయ అస్థిరతను సృష్టించేందుకు ప్రయతిస్తునాయని విమర్శించారు.



భారత్‌లో బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్, దాని రాజకీయ మిత్రపక్షాలు ప్రయతిస్తునాయని మిగతా 2లో

వారికి మీరైనా వివరించండి...! లేదా నను చెప్పమంటారా...!"

- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై రాహుల్ గాంధీ విమర్శలు
- విదేశాంగ మంత్రి జైశంకర్‌ను 'రూబియో సిబ్బంది' అంటూ పరోక్షంగా వ్యాఖ్యలు
- విదేశాంగ శాఖ అధికారులు గందరగోళంలో ఉనారంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్



అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనకు ముందే రాజకీయ వివాదం నెలకొంది. ఈ పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, మిగతా 2లో

'ప్రతి రక్తదాతా.. జీవదాతే'.. పేదల జీవితాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భరోసా



- విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధునిక బ్లడ్ బ్యాంక్, తలసేమియా కేర్ సెంటర్ ప్రారంభం
- ఆరోగ్యంగా ఉన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చిన నారా భువనేశ్వరి
- గిరిజన ప్రాంతాల్లో మొబైల్ క్లినిక్స్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తునామని వెల్లడి
- తలసేమియా చినారులకు ఉచితంగా రక్తం, మందులు అందిస్తామని హామీ
- నెల రోజుల్లో అనంతపురంలోనూ రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు సనాహాలు

రక్తదానం కేవలం దానం మాత్రమే కాదని, అది మరో మనిషి ప్రాణానికి ఇచ్చే భరోసా అని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అనారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన కుటుంబం పడే ఆవేదనను అర్థం చేసుకుని, పేద రోగులకు అండగా నిలవాలనే లక్ష్యంతోనే ఈ సేవా కార్యక్రమాలను విస్తరిస్తునట్లు తెలిపారు. విజయవాడలో ఎన్టీఆర్ మెమోరియల్ మిగతా 2లో

- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం
- తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది.
- ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాని ఏర్పాటు చేయనునట్లు ఆ సంస్థ ప్రకటించింది.
- ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనునాయి.
- శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది.

తయారీ కేంద్రాని కూడా ఏర్పాటు చేయండి

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ.. సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ



తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాని ఏర్పాటు చేయనునట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనునాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. మిగతా 2లో

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తునారా?



- అజిత్ దోవల్‌ను రాజకీయాల్లోకి లాగుతునారు
- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు.
- రాహుల్ గాంధీ దిగజారి మాట్లాడుతునారని, దేశంలో ఓటు చోరీ జరగలేదని అనారు.

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ దిగజారి మాట్లాడుతునారని, దేశంలో ఓటు చోరీ జరగలేదని అనారు. ఎనికల సంఘం, ఈవీఎంలపై కాంగ్రెస్ చేస్తున ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. కాంగ్రెస్ గెలిస్తే జ్ఞానేశ్ కుమార్, ఈవీఎంలను లక్ష్యంగా చేసుకుంటునారని విమర్శించారు. మిగతా 2లో

మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి ఒక రాక్షస క్రీడ.. ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది

సీఎం చంద్రబాబే హింసను ప్రోత్సహిస్తునారని తీవ్ర ఆరోపణ

- పుంగనూరులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై దాడి జరిగిందన జగన్
- ఓటమి భయంతోనే అధికార కూటమి దాడులకు పాల్పడుతోందని విమర్శ
- రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో దాడి జరిగిందంటూ ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో దాడి జరిగిందంటూ ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటువంటి దాడులను ప్రోత్సహిస్తూ పాలిస్తునారని ఆయన మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎనికల్లో నామినేషన్లు వేసేందుకు వెళుతున వైసీపీ అభ్యర్థులను, మిగతా 2లో

హైదరాబాద్ కేంద్రంగా ఫేక్ డిఫెన్స్ కంపెనీలు



ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు..
1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్
ఎల్‌నినో హెచ్చరికలునా ముందస్తు చర్యలు లేవు
1,000 టీఎంసీల నీరు వృథా చేశారంటూ..
తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

6వ రోజు దసరా ఉత్సవాలు.. దుర్గమ్మకు చీర - సారె సమర్పించిన సీఎం దంపతులు

రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించా

- కనకదుర్గ అమ్మ వారికి పట్టువస్త్రాల సమర్పించిన అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఆరవ రోజు ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.
- మూలానక్షత్రం కావడంతో సరస్వతీదేవి రూపంలో దర్శనమిస్తోన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే క్యూలైన్లలో బైరులు తీరారు.



ఆరవ రోజు ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూలానక్షత్రం కావడంతో సరస్వతీదేవి రూపంలో దర్శనమిస్తోన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే క్యూలైన్లలో బైరులు తీరారు. గంటగంటకూ భక్తుల రద్దీ పెరుగుతుండటంతో.. వేగంగా దర్శనాలు అయ్యేలా ఆలయ అధికారులు మిగతా 2లో

బంగ్లాదేశ్ తరహాలో భారత్‌లో పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నం

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.ప్రజాస్వామ్యాని కాపాడుతునామనే పేరుతో రాజకీయ అస్థిరతను సృష్టించేందుకు ప్రయతిస్తునాయని విమర్శించారు. శుక్రవారం (అక్టోబర్ 16) ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, రాహుల్ గాంధీపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.దేశ యువత శక్తిని అభివృద్ధి, నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొనారు. అయితే కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు యువతను రాజకీయ ఘర్షణలకు ఉపయోగించుకుంటునాయని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున పరిణామాల తరహాలో భారత్‌లోనూ అధికార మార్పు కోసం ప్రయతిస్తునాయని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచేలా వ్యవహరించడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఇవనీ కాంగ్రెస్ లక్ష్యాలేనంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకునాయి.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఎనికల సంఘం, ప్రధాన ఎనికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున నిరసనలను రాజ్‌నాథ్ సింగ్ ప్రశించారు. ఈ అంశాలపై పోరాటం చేస్తునామని కాంగ్రెస్ చెబుతునప్పటికీ, అసలు లక్ష్యం అధికారాని చేజిక్కించుకోవడమేనని ఆరోపించారు. 'పాలన మార్పు' వంటి పదాలను ఉపయోగించడం వెనుక ఉద్దేశాలను ప్రజలు గమనించాలని ఆయన వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయకూడదని అనారు. ఇవి రాజ్‌నాథ్ సింగ్ చేసిన రాజకీయ ఆరోపణలు కాగా, వాటిపై కాంగ్రెస్ వైఖరిని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.ప్రజాస్వామ్య హక్కుల పేరుతో అరాచకాని ప్రోత్సహించడం, రాజ్యాంగ సంస్థలను బలహీనపరచడం సమర్థనీయం కాదని రాజ్‌నాథ్ సింగ్ అనారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని రాహుల్ గాంధీకి సూచించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలని, రాజకీయ ప్రయోజనాల కోస దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించకూడదని పేర్కొనారు. ప్రజల తీర్పును గౌరవించాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు.కాంగ్రెస్ గత పాలనలో చోటుచేసుకున పరిణామాలను కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. 1975లో ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ, 1984లో సిక్కులపై జరిగిన హింస, 1990లో కరసేవకులకు సంబంధించిన ఘటనలను ఉదహరిస్తూ కాంగ్రెస్ వైఖరిని విమర్శించారు. "1975లో ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాని జైల్లో పెట్టారు. ఇప్పుడు రాహుల్ గాంధీ జేబులో రాజ్యాంగాని పెట్టుకుని అరాచకం సృష్టించేందుకు ప్రయతిస్తునారు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు వార్తా కథనాలు పేర్కొనాయి.ఎనికల సంఘం పనితీరు, కమిషనర్ల నియామకాలపై కాంగ్రెస్ గతంలో వ్యవహరించిన తీరును కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రశించారు. మాజీ ప్రధాన ఎనికల కమిషనర్ టీఎన్ శేషన్, ఎనికల కమిషనర్ నవీన్ చావ్లాకు సంబంధించిన గత వివాదాలను ప్రస్తావించారు. నవీన్ చావ్లా కాంగ్రెస్ నాయకులకు ఎనికల సంఘానికి సంబంధించిన రహస్య సమాచారాని చేరవేశారని టీఎన్ శేషన్ ఆరోపించినట్లు రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ చావ్లాకు అండగా నిలిచి, తర్వాత ఆయన ప్రధాన ఎనికల కమిషనర్ అయ్యే వరకు మద్దతు ఇచ్చిందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలతో ఎనికల సంఘం స్వతంత్రత, రాజకీయ పార్టీలకు దాని నియామకాలతో ఉన సంబంధాలపై మరోసారి చర్చ మొదలైంది.

వారికి మీరైనా వివరించండి...! లేదా నను చెప్పమంటారా...!"

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతునాయి. విదేశాంగ మంత్రిని ఉద్దేశించి ఆయన పరోక్షంగా 'రూబియో సిబ్బంది' అని సంబోధించడంపై విమర్శలు వెల్లువెత్తుతునాయి.వచ్చే వారం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్‌లో పర్యటించనునారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన రిలయన్స్ యూనిట్‌ను సందర్శించనునారు. అనంతరం ముంబైలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉనతాధికారులతో సమావేశమవుతారు. ఈ భేటీలలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రూబియో తన సిబ్బందిని ముంబైకి రమ్మని ఆదేశించారు. మోదీ గారూ... విదేశాంగ మంత్రిత్వ శాఖలో మీ అధికారులు ఏం జరుగుతుందో తెలియక గందరగోళంలో ఉనారు. వారికి మీరైనా వివరించండి...! లేదా నను చెప్పమంటారా...!" అని తన పోస్టులో పేర్కొనారు.రాహుల్ గాంధీ తన పోస్టులో ఎక్కడా జైశంకర్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, "రూబియో తన సిబ్బందిని రమ్మనారు" అని అనడం ద్వారా పరోక్షంగా విదేశాంగ మంత్రిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తునారు. ఒక దేశ విదేశాంగ మంత్రిని, మరో దేశ విదేశాంగ మంత్రికి చెందిన 'సిబ్బంది' గా అభివర్ణించడం అనుచితమని, ఇది దౌత్యపరమైన హోదాను కించపరచడమేనని విమర్శలు వస్తునాయి.

'ప్రతి రక్తదాతా.. జీవదాతే'.. పేదల జీవితాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భరోసా

ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తలసేమియా కేర్ సెంటర్, ఆధునిక రక్తనిధి కేంద్రాని (బ్లడ్ బ్యాంక్) ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రాని విజయవాడ నగర ప్రజలకు అంకితం చేస్తునట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ, విజయవాడలో ఏర్పాటు చేసిన ఈ భవనం కేవలం కట్టడం కాదని, పేద రోగుల జీవితాలకు వారధి అని అభివర్ణించారు. ఇది ప్రజల సేవ, నమ్మకం, భరోసాకు చిరునామాగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా ఉన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్‌కు ప్రజలంటే అపారమైన ప్రేమ అని, వారి కోసం పనిచేయడమే జీవితంగా భావించేవారని గుర్తు చేసుకునారు. సమాజంలో చివరి వ్యక్తికి సైతం మెరుగైన జీవనం అందాలన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ట్రస్ట్‌ను స్థాపించారని వివరించారు.గత 29 ఏళ్లుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, జీవనోపాధి, స్వచ్ఛమైన తాగునీరు వంటి అనేక రంగాల్లో సేవలందిస్తోందని భువనేశ్వరి తెలిపారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా ఈ సేవా కార్యక్రమాల్లో భాగస్వామిని కావడం తన అదృష్టమని అనారు. ఇది ఏ ఒక్కరికో పరిమితమైన సంస్థ కాదని, సేవ చేయాలనే తపన ఉన ప్రతి ఒక్కరిదని పేర్కొనారు. ప్రజల నమ్మకంతో నిర్మించిన ఈ సేవా యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సంజీవని మొబైల్ క్లినిక్స్, ఎన్టీఆర్ ఆరోగ్య రథాల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని మారుమూల, గిరిజన ప్రాంతాల ప్రజల వద్దకే వెళ్లి ఉచితంగా వైద్యం, మందులు అందిస్తునట్లు వివరించారు. ఎన్టీఆర్ సుజల కార్యక్రమం ద్వారా పలు ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి సురక్షిత తాగునీరు అందిస్తునామని చెప్పారు.మహిళా సాధికారతకు ట్రస్ట్ పెద్దపీట వేస్తోందని భువనేశ్వరి అనారు. మహిళలకు కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం నింపి కుటుంబానికి అండగా నిలబడేలా ప్రోత్సహిస్తునామని తెలిపారు.

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తునారా?

జ్ఞానేశ్ కుమార్‌ను వదిలిపెట్టబోమని రాహుల్ గాంధీ అంటునారని, ఆయన దాదాగిరి చేస్తునారా? అని ప్రశించారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లారాడారు.జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరును కూడా రాజకీయాల్లోకి లాగుతునారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. అజిత్ దోవల్ పేరు చెబితే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడతాయని వ్యాఖ్యానించారు. దేశ యువత హృదయాల్లో అజిత్ దోవల్ ప్రత్యేక స్థానం సంపాదించుకునారని పేర్కొనారు. ఈ దేశంలో ఓట్ చోరీ జరగలేదని, చోరీకి పాల్పడేవారికి ప్రజలు ఓట్లు వేయడం లేదని అనారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)తో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ అనేక రాష్ట్రాల్లో విజయం సాధించిందని గుర్తుచేశారు.

మేం అడ్డుకుంటే నామినేషన్లు వేసేవారా

నామినేషన్ల పర్వం సమయంలో రాజుకున్న రాజకీయ వేడి ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది. వైసీపీ, కూటమి ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ, తోపులాట చోటుచేసుకున్నాయి. పరిస్థితి చేయి దాటడంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. శాంతిభద్రతలను అదుపులోకి తీసుకువచ్చేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు.ఈ ఉద్రిక్తతల వెనుక వైసీపీ నాయకులదే ప్రధాన పాత్ర ఉందని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కావాలనే వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించి, తమ నామినేషన్ పత్రాలను చించేశారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాము కనుక మనసుపెట్టి అడ్డుకోవాలనుకుంటే అసలు వైసీపీ నేతలు నామినేషన్లే వేసేవారు కాదని స్పష్టం చేశారు. ఇటువంటి అరాచక చర్యల వల్లే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని పూర్తిగా తిరస్కరించారనే విషయాన్ని వైసీపీ నేతలు గ్రహించాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు.రాష్ట్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సత్యకుమార్ తేల్చిచెప్పారు. తాము ఎంత సంయమనం పాటిస్తున్నప్పటికీ, కావాలనే ప్రతిపక్షాలు మళ్లీ మళ్లీ రెచ్చగొట్టాలని చూస్తే మాత్రం చట్టపరంగా తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు తావులేదని, ఎవరైనా హద్దు మీరి వ్యవహరిస్తే సహించేది లేదని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది

దాడులు, బెదిరింపులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఎన్నికలు జరిపాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అడ్డుకోవడమే లక్ష్యంగా గత మూడు, నాలుగు రోజులుగా బయట ప్రాంతాల నుంచి రౌడీలు, గూండాల ముఠాలను తీసుకొచ్చి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కున్నూరులో చోటుచేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చగా నిలుస్తున్నాయని వ్యాఖ్యానించారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్లిన తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కర్రలు, రాళ్లతో దాడులు చేశారని మిథున్‌రెడ్డి తెలిపారు. చైర్మన్ అభ్యర్థిని నామినేషన్ వేయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో తనపై హత్యాయత్నం చేశారని వెల్లడించారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారని, పలు వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలవనీయకుండా భయపెట్టే ప్రయత్నాలు సాగనివ్వబోమని ఇకపై హెచ్చరించారు.కున్నూరు ప్రాంతంలో సాధారణంగా ప్రశాంత వాతావరణం ఉంటుంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో బయట ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వ్యక్తులను సమీకరించి గొడవలు సృష్టిస్తున్నారు. సుమారు 50 మంది వరకు బయట రాష్ట్రాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి దాడులకు పాల్పడ్డారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల ప్రోద్బలంతోనే బయట ప్రాంతాల నుంచి వ్యక్తులను సమీకరించి దాడులకు ప్రణాళిక రచించారు.

తయారీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయండి

హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణలో పారిశ్రామిక రంగానికి మరో భారీ ఊరట లభించింది. ప్రముఖ ప్రముఖ గ్లోబల్ ఆటోమొబైల్ దిగ్గజం 'హుందాయ్ మోటార్స్' రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డితో హుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ పరిధిలో రూ. 8,528 కోట్లు పెట్టుబడితో తమ అంతర్జాతీయ స్థాయి రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు హుందాయ్ ప్రతినిధులు సీఎంకు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని యువతకు సుమారు 4,276 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. అత్యంత ఆధునిక ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ ప్రొడక్షన్ లైన్, ప్రొటోటైపింగ్ ప్లాట్‌ఫామ్‌లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నట్లు స్పష్టం చేశారు.హుందాయ్ ప్రతినిధుల విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రానికి కావలసిన అనుమతులను వేగవంతంగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే సమయంలో తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని సీఎం వివరించారు. కేవలం పరిశోధనా కేంద్రానికే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో హుందాయ్ కార్ల తయారీ కేంద్రాన్ని కూడా తెలంగాణలోనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యానికి రేవంత్ రెడ్డి ప్రతిపాదన చేశారు.ఐక్యరాజ్యసమితి 100 దేశాల్లో ఎల్ నినో ప్రభావం ఉంటుందని ప్రకటించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తీవ్ర నీటి ఎద్దడి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఐరాస హెచ్చరిస్తోందని తెలిపారు. శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణులు పలు సూచనలు చేస్తున్నారని వివరించారు. నీటి, విద్యుత్ సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని తెలిపారు హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో గురువారం రాత్రి రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "ఒక సీజన్ పంటను వాయిదా వేసుకోవాలి. కేంద్రానికి నివేదికలు పంపి సాయం అడుగుతాం. విద్యుత్‌తో పాటు నీటి అవసరాలు పెరుగుతున్నాయి. సాగు, తాగునీరు ఇవ్వలేని పరిస్థితులు. రాబోయే 10 నెలలు రాష్ట్రానికి అత్యంత కీలకం. ప్రజలను భాగస్వాములను చేస్తూ సమస్యలను అధిగమించాల్సి ఉంది. కొవిడ్‌తో ప్రపంచమే ?స్తంభించింది... ఇప్పుడు అలాంటి పరిస్థితే మళ??లీ రాబోతుంది. 1950 తర్వాత చాలా సందర్భాలలో ఎల్ నినో రూపంలో కరువు వచ్చింది. ఇప్పుడు సూపర్ ఎల్ నినో వచ్చింది. దీన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రభుత్వం దీర్ఘకాలిక కార్యచరణ సిద్ధం చేసింది. ప్రతి ఒక్కరూ కార్యాచరణలో భాగం కావాలి. రైతులపై ఎల్ నినో తీవ్ర ప్రభావం పడింది. వర్షాలు తక్కువ పడడం వల్ల తీవ్ర విద్యుత్ సమస్య ఏర్పడుతుంది. ఇది పరిశ్రమలపై కూడా పడింది. వేసవి కాలం నుంచే ఎల్ నినోపై రైతులకు అవగాహన కల్పించాం. గత మూడు సంవత్సరాలలో అక్టోబర్‌లో 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండేది. కానీ ఈ సంవత్సరం 20 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. ఎండాకాలం అక్టోబర్ నెలలోనే వచ్చింది. నీటి, విద్యుత్ సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారు" అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు.

'చేతులెత్తి అభ్యర్థిస్తునా.. ఒక్క అవకాశం ఇవ్వండి'

పవన్ కల్యాణ్ అనారు. తెలంగాణ యువత ఆశించింది జనసేన సాధిస్తుందని అనారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల్లో ప్రచారానికి ఉపయోగించే "జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్" ప్రచారం రథంను పవన్ కళ్యాణ్ ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావును గెలిపించాలని పట్టభద్రులను కోరారు. తానెప్పుడూ ప్రజల పక్షానే నిలబడ్డానని, తెలంగాణలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని మొట్టమొదటి సారిగా చేతులెత్తి అడుగుతునానని అనారు.జనసేన పార్టీని తెలంగాణలోనే స్థాపించినట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ద్వారా మొట్టమొదటి సారి తెలంగాణ రాష్ట్రానికి సేవ చూసుకునే అవకాశం, అదృష్టం లభిస్తోందని అనారు. గడల శ్రీనివాసరావుకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. కొత్త తరం యువత భవిష్యత్తు కోసం, వారి యొక్క రాజకీయ ఆకాంక్షల కోసం డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రచార రథం ద్వారా ప్రజల్లోకి వస్తునట్లు చెప్పారు.120 రోజుల పాటు ప్రచార రథం ద్వారా ప్రజల్లో తిరుగుతారని, మన తెలంగాణ కోసం ప్రతి ఒక్క పట్టభద్రులు ఈ ప్రచార రథం ఆవశ్యకతను గుర్తించాలని, ప్రచార రథంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల కుర్చీలో కూర్చుని, మీ యొక్క సమస్యలు, ఆలోచనలను పంచుకుని, ఆకాంక్షలను, ఆశయాలను తెలియజేసి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో ఒక లక్ష రూపాయలు కూడా చేతిలో లేకుండా బోర్ వెల్ వేయించిన సందర్భంలో ఆ రోజు ఏర్పడిన ఆకాంక్ష ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 30 వేల కోట్ల రూపాయలతో జల్ జీవన్ ధార పథకం చేపట్టే స్థాయికి వెళ్ళిందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎనికల ప్రచారానికి జనసేన సిద్ధమైంది. ఈ ఎనికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' ప్రచార రథాని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శుక్రవారం హైదరాబాదులో ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా బరిలో ఉన డాక్టర్ గడల శ్రీనివాసరావుకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రచారానికి సంబంధించి ఆయనకు పలు సూచనలు చేశారు.ఈ 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' కేవలం ఎనికల ప్రచార వాహనంగానే పరిమితం కాకూడదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. యువత ఎదుర్కొంటున సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేసే ఒక ప్రజాసేవా వేదికగా ఇది కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాదులోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో లక్ష మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, మరో ఐదు లక్షల మందిని ఆ దిశగా తీర్చిదిద్దు తామని ప్రకటించారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దసరా శరన్నవరాత్రుల వేళ జాతీయ సరస్ మేళా నిర్వహించడం విజయవాడకు మరింత శోభ తెచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం ప్రారంభించిన ఆమె.. ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించారని కొనియాడారు. సంకల్ప బలం, ధైర్యం ఉంటే మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆమె నిరూపించారని తెలిపారు. జాతీయ సరస్ మేళాలో 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని సీఎం తెలిపారు. ఇది కేవలం 14 రోజులపాటు జరిగే ప్రదర్శన కాదని, గ్రామీణ మహిళల ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెట్ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆదాయాన్ని పెంచడం, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల మహిళలు తమ అనుభవాలను పంచుకోవడంతోపాటు విజయగాథలను తెలుసుకోవాలని, కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు, 1.10 కోట్ల మంది సభ్యులు ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ఈ సంఘాల ద్వారా రూ.69 వేల కోట్ల టర్నోవర్ నమోదవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు 3.5 కోట్ల మందికి చేరుతున్నాయని వివరించారు. గతంలో వెలుగు కార్యక్రమం ద్వారా మహిళలు ఏర్పాటు చేసిన సరస్ మేళాలో భాగంగా 'లఖ్‌పతి దీదీ' మేళాను నిర్వహించడం ఒక విశేషమైన కలయికగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి అంటే గ్రామాల వికాసమని చెప్పుకొచ్చారు. మహిళల స్టాళ్లను సందర్శించే అవకాశం దక్కిందని.. వారి ఉత్సాహం, వారి ముఖాల్లోని చిరునవ్వు చూస్తుంటే మహిళలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని స్పష్టమవుతోందన్నారు. ఒకప్పుడు మహిళలు వెనుకబడి ఉండేవారని.. కేవలం కుటుంబ సంరక్షణకే పరిమితమై, ఆర్థికంగా చిన్న చిన్న అవసరాల కోసం కూడా ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ నేడు మహిళలు సంపూర్ణంగా స్వయం సమృద్ధి సాధించారన్నారు. మహిళలు కేవలం స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, ఇతరులకు కూడా ఆసరాగా నిలుస్తున్నారని ముర్ము తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనలో మహిళల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన, మహిళల సంకల్పం దేశంలోని ముఖ్యమంత్రులందరి ఉమ్మడి కృషి ఫలితంగా మహిళా సాధికారత ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. 2047 కంటే ముందే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు.

మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి ఒక రాక్షస క్రీడ.. ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది

నాయకులను అడ్డుకుంటునారని మండిపడ్డారు. రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని, చంద్రబాబుకు హింస కొత్తేమీ కాదని జగన్ విమర్శించారు. పార్టీ లోక్‌సభాపక్ష నేతకు కూడా రక్షణ కల్పించలేని దుస్థితి నెలకొందనారు. ఓటమి భ

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారుల నియామకం

-నెల్లూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్ల



మేనేజ్మెంట్ కు జి కేశవర్ధన్ రెడ్డి, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ అధికారులుగా జిల్లా ఆడిట్ అధికారి డి సింహాద్రి, డి సి ఓ గుర్రప్ప, అబ్జర్వర్ల పర్యటనకు డీఎస్ఓ ఐ పుల్లయ్య, కే శ్రీనివాసులు, కంప్యూటర్ జేషన్ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ శ్రీరాములు, వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ నోడల్ అధికారిగా ఆర్ ఐ ఓ టి వరప్రసాద్ రావు, డెవలప్మెంట్ అధికారి ఎస్కే అబ్దుల్, పోస్టల్ బ్యాలెట్ పేపర్, సర్వీస్ ఓటర్ల అధికారిగా డిఆర్డిఎ పిడి వి నాగరాజుకుమారి, మైక్రో అబ్జర్వర్ అపాయింట్మెంట్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారిగా ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, మేనేజ్మెంట్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్ పి ఆర్ ఎస్ ఈ కోటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయభాస్కర్, బ్యాలెట్ బాక్స మేనేజ్మెంట్ అధికారిగా మెప్మా పీడీ కిరణ్ కుమార్, ఓటర్ల జాబితా జాబితా నోడల్ అధికారిగా డిప్యూటీ కలెక్టర్ సోమ్లా నాయక్, మీడియా, సమాచార నిర్వహణకు జిల్లా పౌరసంబంధాల అధికారి పి. వేణుగోపాల్ రెడ్డి, ఎన్నికల ఫిర్యాదుల పరిష్కారానికి చీఫ్ ప్లానింగ్ అధికారి టి లక్ష్మీనరసింహులు,ఎన్నికల వార్తలు,పత్రికా కథనాల పర్యవేక్షణకు జిల్లా పౌరసంబంధాల అధికారితో పాటు జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి. వెంకట లక్ష్మమ్మను కలెక్టర్ నియమించారుఅలాగే ఎన్నికల సిబ్బంది నిర్వహణ, శిక్షణ, రవాణా, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్లు, వెబ్కాస్టింగ్,కంప్యూటరీకరణ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ,పరిశీలకులకు సమాచారం అందించడం, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడం తదితర బాధ్యతలకు సంబంధిత శాఖల అధికారులను నియమించారు.నియమితులైన నోడల్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు, విధివిధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. తమకు కేటాయించిన విధులను సకాలంలో నిర్వహిస్తూ, ఎలాంటి ఫిర్యాదులకు తావులేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు.జిల్లా స్థాయిలో నియమితులైన నోడల్ అధికారులకు సహకరించేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు.

నెల్లూరు,అక్టోబర్ 16,(సీమ కిరణం న్యూస్) : జిల్లాలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్ల 20 అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, శాంతిభద్రతలు, ఎన్నికల భద్రతా ప్రణాళిక, సిబ్బంది నిర్వహణ, ఎన్నికల సామగ్రి ముద్రణ, రవాణా,శిక్షణ,ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, పరిశీలకులకు అవసరమైన సమాచారం అందించడం, మీడియా,కంప్యూటరీకరణ, ఫిర్యాదుల పరిష్కారం, వెబ్కాస్టింగ్, పోస్టల్ బ్యాలెట్, మైక్రో అబ్జర్వర్ల నియామకం,వార్తలు--పత్రికా కథనాల పర్యవేక్షణ, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, బ్యాలెట్ బాక్సులు, ఓటర్ల జాబితాలు, ఎన్నికల సామగ్రి నిర్వహణ తదితర అంశాలకు నోడల్ అధికారులను నియమించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, శాంతిభద్రతలు, భద్రతా ప్రణాళికకు జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, అదనపు ఎస్పీ సౌజన్య, మాన్ పవర్ మేనేజ్మెంట్, రాండమైజేషన్ నోడల్ అధికారులుగా డిఆర్వో ఎన్ విజయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ జి కేశవర్ధన్ రెడ్డి, డీఈవో బాలాజీ రావు, మేనేజర్ బి వెంకట నాగార్జున, ఐటీ ఏపీవో పవన్ కుమార్, ప్రింటింగ్ ఆఫ్ బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ పేపర్ల పరిశీలన, డిస్ట్రిబ్యూషన్ నోడల్ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సన్నీ వంశీకృష్ణ, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ కు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ బి చందర్, ట్రైనింగ్

గంజాయి సాగు, నిల్వ,రవాణా,విక్రయాలు చేసిన కఠిన చర్యలు తప్పవు

-నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల

-మొక్కజొన్న పంట మాటున గంజాయి సాగు.. పోలీసుల మెరుపు దాడి

-దుత్తలూరులో రెండు ఎకరాల్లో గంజాయి సాగు గుర్తింపు

-నలుగురు పట్టివేత డ్రోన్ సాయంతో అక్రమ సాగు వెలుగులోకి.. అంతర్రాష్ట్ర నెట్వర్క్పై పోలీసుల దర్యాప్తు

-గంజాయి మొక్కలను దగ్ధం చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు











నెల్లూరు,అక్టోబర్ 16,(సీమ కిరణం న్యూస్): మొక్కజొన్న పంట మాటున గంజాయి సాగు చేస్తున్న అక్రమ వ్యవహారాన్ని నెల్లూరు జిల్లా పోలీసులు వెలుగులోకి తెచ్చారు. నెల్లూరు జిల్లా,ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని దుత్తలూరు గ్రామ శివారులో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న గంజాయి పంటను డ్రోన్ సాంకేతికత సహాయంతో గుర్తించి, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి సాగు వెనుక ఆర్థిక సహకారం అందిస్తున్న వ్యక్తులు, కొనుగోలుదారులు, రవాణా మార్గాలు, ఇతర ప్రాంతాలతో ఉన్న సంబంధాలపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల, ఐపీఎస్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల అక్రమ సాగు,రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అక్టోబర్ 15న దుత్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సాగు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో,పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. దుత్తలూరు గ్రామ శివారులోని సర్వే నంబర్ 1582-2లో సుమారు 9.5 ఎకరాల వ్యవసాయ భూమిని పరిశీలించగా, మొదట మొక్కజొన్న పంట మాత్రమే ఉన్నట్లు కనిపించింది. అయితే డ్రోన్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించడంతో మొక్కజొన్న పంట మధ్యలో సుమారు రెండు ఎకరాల్లో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించారు. గంజాయి మొక్కలకు డ్రిప్ విధానంలో నీటి సరఫరా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు.అనంతరం రెవెన్యూ అధికారుల సమక్షంలో గంజాయి మొక్కలను తొలగించి దగ్ధం చేశారు.పోలీసులు అక్కడికి చేరుకున్న సమయంలో కొందరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా,అప్రమత్తమైన సిబ్బంది ఆరు మందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ అక్రమ సాగులో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్న పోలీసులు వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గంజాయి సాగుకు ఆర్థిక సహకారం అందించడం, పంటను పరిశీలించడం, పంట చేతికి వచ్చిన తరువాత కొనుగోలు చేసి సరఫరా చేసేందుకు ముందస్తుగా డబ్బులు చెల్లించడం వంటి అంశాలు ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.అంతేకాకుండా, అదుపులోకి తీసుకున్న వారిలో ఒకరు గతంలో గంజాయి రవాణా, విక్రయాలకు సంబంధించిన వ్యవహారాల్లో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులతో ఉన్న సంబంధాలు,ఆర్థిక లావాదేవీలు,గంజాయి కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిన వారి వివరాలను సేకరిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం వెనుక ప్రధాన సూత్రధారులు ఎవరనే విషయాన్ని గుర్తించడంతోపాటు, గంజాయి సరఫరా చేయాలనుకున్న ప్రాంతాలపై కూడా దర్యాప్తు చేస్తున్నారు.గంజాయి సాగు కోసం ఉపయోగించిన భూమి,విత్తనాల సమకూర్పు,నీటి సరఫరా ఏర్పాట్లు,ఆర్థిక వనరులు తదితర అంశాలపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. కేవలం సాగుదారులకే పరిమితం కాకుండా,వారికి సహకరించినవారు, పెట్టుబడులు పెట్టినవారు, కొనుగోలుదారులు, రవాణాదారులను కూడా గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.జిల్లాలో గంజాయి సాగు, నిల్వ,రవాణా,విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల స్పష్టం చేశారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను గుర్తించాలని పోలీసు అధికారులకు సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు, సమాజ ఆరోగ్యం దెబ్బతింటాయని పేర్కొంటూ,ఇలాంటి అక్రమాలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, నిల్వ,రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా పోలీసు కార్యాలయం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

నా కుమారుడిపై అక్రమ కేసులతో రాజకీయ వేధింపులు

ఎన్ని బెదిరింపులకు పాల్పడినా భయపడేది లేదు: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

కర్నూలులో వైఎస్సార్సీపీ నేతల ప్రెస్మీట్.. రామోహన్రెడ్డికి అండగా ఉంటామని నేతల వెల్లడి





కర్నూలు ప్రతినిధి నజీర్, అక్టోబర్ 16 (సీమకిరణం న్యూస్): తన కుమారుడు రామోహన్రెడ్డిపై అక్రమ కేసులు నమోదు చేసి రాజకీయంగా వేధిస్తున్నారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆరోపించారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా తాను భయపడే ప్రసక్తే లేదని, ప్రజల పక్షాన నిలబడి తన పోరాటాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కర్నూలులోని వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ తమ ఇంటికి వచ్చిన పోలీసులు తన కుమారుడు రామోహన్రెడ్డిని తీసుకెళ్లి కేసులు నమోదు చేశారని తెలిపారు. సత్యనారాయణ అనే వ్యక్తిని కిడ్నాప్ చేశారనే ఆరోపణలతో తన కుమారుడిపై కేసు పెట్టారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం వెనుక రాజకీయ కక్షసాధింపు ఉందని ఆమె ఆరోపించారు. తన కుమారుడికి, సత్యనారాయణకు మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలను రాజకీయ రంగు పులిమి కిడ్నాప్ కేసుగా మార్చారని శ్రీదేవమ్మ విమర్శించారు. డబ్బుల వ్యవహారంలో వాస్తవాలను పక్కనపెట్టి తన కుమారుడిని కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునే ప్రయత్నం...

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే బెదిరింపులకు పాల్పడుతున్నారని శ్రీదేవమ్మ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. తన భర్తను కోల్పోయినప్పటికీ తనను నమ్ముకున్న ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఆమె తెలిపారు. ఇలాంటి చర్యలతో తన సంకల్పాన్ని అడ్డుకోలేరని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.

వైఎస్సార్సీపీ నాయకుల సంఘీభావం..

ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్రెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ మేయర్ బీవై రామయ్య, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరకులపాడు ప్రదీప్రెడ్డి తదితరులు మాట్లాడారు. రామోహన్రెడ్డి వ్యవహారంపై వారు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించేందుకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు!

100 మీటర్ల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.. అభ్యర్థితో పాటు ఇద్దరికే అనుమతి

నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుస్మిత



నంద్యాల క్రైమ్, అక్టోబర్ 16, (సీమకిరణం న్యూస్) : నంద్యాల మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుస్మిత తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 52 వార్డులకు సంబంధించి అక్టోబర్ 16, 17, 18 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు స్వీకరిస్తారు. అభ్యర్థులు నిర్దీత సమయానికి తమ నామినేషన్లను సమర్పించాలని అధికారులు సూచించారు. అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా నామినేషన్ కేంద్రంలో ప్రత్యేక హెల్ప్డెస్క్ ఏర్పాటు చేశారు. వార్డుల వారీగా గదుల వివరాలను తెలియజేసే సూచిక బోర్డులను సైతం అందుబాటులో ఉంచారు. దీంతో అభ్యర్థులు తమకు కేటాయించిన గదులను గుర్తించి నామినేషన్ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవచ్చు. భద్రతా చర్యల్లో భాగంగా నామినేషన్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రమే కేంద్రంలోకి ప్రవేశం కల్పిస్తారు. ఒక్కో నామినేషన్కు మొత్తం ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుంది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పోలీసు శాఖకు సహకరించి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఏఎస్పీ సుస్మిత సూచించారు.

శ్రీ మహాలక్ష్మి అలంకారంలో శ్రీ వాసవి మాత



ప్యాపిలి అక్టోబర్ 16(సీమ కిరణం న్యూస్): ప్యాపిలి అమ్మవారి శాలలో దసరా నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజు శ్రీ వాసవి మాత శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

మద్యం దుకాణాల్లో రికార్డుల పరిశీలన

ఎక్సైజ్ సీఐ జాఫ్రులా



ప్యాపిలి, అక్టోబర్ 16 (సీమ కిరణం న్యూస్) : నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు ప్యాపిలి గ్రామంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు సీఐ జాఫ్రులా తెలిపారు.గ్రామంలో నాటుసారా విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో దాడులు చేపట్టగా, ఎలాంటి కేసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు. అనంతరం ప్యాపిలి మండలంలోని మూడు మద్యం దుకాణాలను తనిఖీ చేసి, అక్కడి రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐ పి. దౌలత్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి, సిబ్బంది ఉమాకాంత్ రెడ్డి, ఇందుమతి పాల్గొన్నారు.

కర్నూలులో టీడీపీలోకి వైసీపీ నేత రంగా.. పలువురు నాయకుల చేరిక!

ప్రభుత్వ అభివృద్ధిని చూసే టీడీపీలో చేరుతున్నారు : మంత్రి టీజీ భరత్

మంత్రి టీజీ భరత్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్న నాయకులు



కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 16,(సీమకిరణం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పలువురు వైఎస్సార్సీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలో 30వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు రంగా తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. కర్నూలులోని మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగా, ఆయన అనుచరులకు మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, టీడీపీలో చేరేందుకు పలువురు నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అయితే పార్టీలో మంచి వ్యక్తులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగి, వివిధ కారణాలతో పార్టీకి దూరమైన నాయకులు తిరిగి సొంత గూటికి చేరుతున్నారని అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలే ఆకర్షణ...

మంత్రి టీజీ భరత్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తాను తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు రంగరాజు తెలిపారు. నగర అభివృద్ధికి జరుగుతున్న కృషి తమను ఆకర్షించిందని పేర్కొన్నారు.

పలువురు నాయకుల చేరిక...

టీడీపీలో చేరిన వారిలో మురళి, రవి, బాబు, మల్లికార్జున, రాజశేఖర్రెడ్డి, తిలక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, 30వ వార్డు ఇన్చార్జి రాజశేఖర్, బూత్ ఇన్చార్జిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్వీ మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ, మేయర్ అభ్యర్థి సుశీల

మాజీ సీఎం వైఎస్ జగన్, ఎస్వీ మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన మేయర్ అభ్యర్థి సుశీల



కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 16 (సీమకిరణం న్యూస్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిని కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ, కర్నూలు నగర మేయర్ అభ్యర్థి సుశీల మర్యాదపూర్వకంగా కలిశారు. తనను కర్నూలు నగర మేయర్ అభ్యర్థిగా ప్రకటించినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డికి మేయర్ అభ్యర్థి సుశీల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి మరియు ఎస్వీ మోహన్ రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కర్నూలులోని ఎస్వీ మోహన్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ భేటీలో జిల్లాలో పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై కాసేపు చర్చించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కర్నూలు ఎస్పీ

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

పోలీసు అధికారులకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు





కర్నూలు క్రైమ్, అక్టోబర్ 16 (సీమకిరణం న్యూస్): ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడూరు, జులకల్ గ్రామాల్లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఓటర్లకు భద్రత కల్పించాలి

గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడే అవకాశం ఉన్నవారిపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు తగిన భద్రత కల్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి పోలీసు అధికారి అప్రమత్తంగా వ్యవహరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కోడుమూరు సీఐ తబ్రేజ్, గూడూరు ఎస్ఐ రాజా కుళాయప్ప, సి. బెళగల్ ఎస్ఐ వేణుగోపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు మెడికల్ కాలేజీ స్కిల్ ల్యాబ్‌లో వరల్డ్ అనస్థీషియా డే వేడుకలు

శస్త్రచికిత్సల్లో అనస్థీషియా వైద్యుల పాత్ర కీలకం



కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 16 (సీమకిరణం న్యూస్): కర్నూలు మెడికల్ కాలేజీ స్కిల్ ల్యాబ్‌లో వరల్డ్ అనస్థీషియా డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనస్థీషియా వైద్య శాస్త్ర పితామహుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ విలియం థామస్ గ్రీన్ మోర్టన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనస్థీషియా వైద్య సేవల ప్రాముఖ్యతను, శస్త్రచికిత్సల్లో ఆ విభాగం అందిస్తున్న సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శస్త్రచికిత్సల సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా, సురక్షితమైన వైద్య సేవలు అందించడంలో అనస్థీషియా వైద్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోవాలని వైద్యులు, వైద్య విద్యార్థులకు సూచించారు. స్కిల్ ల్యాబ్‌లో అందించే ప్రాక్టికల్ శిక్షణ వైద్య నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అనస్థీషియా వైద్య సేవల ప్రాధాన్యత, శస్త్రచికిత్సల సమయంలో రోగుల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లుతో పాటు మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, క్యాన్సర్ హాస్పిటల్ ఇన్‌చార్జి డాక్టర్ ప్రకాష్, అనస్థీషియా విభాగానికి చెందిన డాక్టర్ విశాల, డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

శివ మృతికి సిపిఐ నాయకుల సంతాపం

మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



కర్నూలు ప్రతినిధి నజీర్, అక్టోబర్ 16, (సీమకిరణం న్యూస్) : వెల్దుర్తి సిపిఐ రైతు సంఘం మండల నాయకుడు డి. రాజు కుమారుడు డి. శివ మృతి పట్ల సిపిఐ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డి. శివ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి. కృష్ణ, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు తదితరులు పాల్గొని డి. శివ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డి. శివ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

రూ.7.05 లక్షల దోపిడీ కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు!

నలుగురు నిందితుల అరెస్టు.. రూ.6.53 లక్షల నగదు, వస్తువులు స్వాధీనం

నంద్యాల క్రైమ్, అక్టోబర్ 16 (సీమకిరణం న్యూస్): భూమి రిజిస్ట్రేషన్ కోసం నగదుతో వెళ్తున్న మహిళను లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడిన నలుగురు నిందితులను కోవెలకుంట్ల పోలీసులు 24 గంటల్లోనే గుర్తించి అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6.17 లక్షల నగదుతో పాటు దోపిడీ సొమ్ముతో కొనుగోలు చేసిన సెల్‌ఫోన్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా అభినందించారు.

భూమి రిజిస్ట్రేషన్ కోసం వెళ్తుండగా దోపిడీ

ఉయ్యాలవాడ మండలం పెద్దయమ్మనూరు గ్రామానికి చెందిన సాన లక్ష్మీదేవి, తన మరిది వెంకట్రాముడు, మామ నరసింహుడితో కలిసి ఈ నెల 14వ తేదీ ఉదయం భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్ కోసం కోవెలకుంట్లకు బయలుదేరారు. వీరు రూ.7,05,000 నగదును బ్యాగులో తీసుకుని మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా, గుల్లదుర్తి గ్రామం దాటిన తర్వాత నిర్మాణంలో ఉన్న టోల్‌గేట్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు మరో మోటార్‌సైకిల్‌పై వెంబడించారు. వారి వాహనాన్ని అడ్డగించి, లక్ష్మీదేవి వద్ద ఉన్న నగదు బ్యాగును లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనలో ఆమె కిందపడటంతో వీపు, చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే ఆమెను కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు

నంద్యాల జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా పర్యవేక్షణలో కోవెలకుంట్ల సీఐ పి. హనుమంత నాయక్, ఎస్ఐ పి. మల్లికార్జున రెడ్డి తమ సిబ్బందితో కలిసి దర్యాప్తును వేగవంతం చేశారు. బాధితులు ప్రయాణించిన మార్గం, నిందితులు పరారైన దిశలోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించారు. ఈ క్రమంలో అక్టోబర్ 16వ తేదీ ఉదయం 11 గంటలకు నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నగదు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు

1. బొబ్బేరి రాఘవేంద్ర అలియాస్ రఘు (45) -- గుండ్లకుంట్ల గ్రామం, పెద్దముడియం మండలం, కడప జిల్లా.
2. ముల్లా నాగిరెడ్డి (32) -- కొండపల్లి గ్రామం, ఉయ్యాలవాడ మండలం.
3. గొగ్గాటి వంశీ రెడ్డి (25) -- కొండపల్లి గ్రామం, ఉయ్యాలవాడ మండలం.
4. మోర బోయిన చంద్రమౌళి అలియాస్ చంద్ర (36) -- పెద్దయమ్మనూరు గ్రామం, ఉయ్యాలవాడ మండలం.



రూ.6.53 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

పోలీసులు నిందితుల నుంచి రూ.6,17,000 నగదుతో పాటు దోపిడీ సొమ్ముతో కొనుగోలు చేసినట్లు తెలిపిన రూ.36,000 విలువైన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మరో మూడు సెల్‌ఫోన్లు, పల్సర్ మోటార్‌సైకిల్, హెల్మెట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నగదు, కొనుగోలు చేసిన ఫోన్ కలిపి రూ.6,53,000 విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పోలీసు సిబ్బందికి అభినందనలు

ఈ కేసు దర్యాప్తులో హెడ్ కానిస్టేబుల్ నాగన్న, సజ్జత్ అలీ, కానిస్టేబుళ్లు మాలిక్, సుధాకర్, మహిళా కానిస్టేబుల్ షాహిన తదితరులు పాల్గొన్నారు. వేగంగా స్పందించి నిందితులను అరెస్టు చేయడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా అభినందించారు.

అన్ని పార్టీలకు ఆత్మీయుడు.. అందరి చూపు విలేఖరి గౌస్ వైపు!

ప్రజా గొంతుక.. జర్నలిజం ముద్దుబిడ్డ..

గోనెగండ్ల ఎంపీటీసీ బరిలో విలేఖరి గౌస్!

ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగ ప్రవేశం..

గౌస్ అభ్యర్థిత్వంపై స్థానికుల్లో ఆసక్తి!



కర్నూలు ప్రతినిధి/గోనెగండ్ల అక్టోబర్ 16, (సీమకిరణం న్యూస్): గోనెగండ్ల మండల రాజకీయాల్లో విలేఖరి గౌస్ పేరు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రజా సమస్యలను వార్తల రూపంలో వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా గుర్తింపు పొందిన గౌస్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతుండటంతో స్థానికంగా ఆసక్తి నెలకొంది. గోనెగండ్ల మండల కేంద్రంలోని 4, 5వ ఎంపీటీసీ స్థానాల నుంచి పోటీ చేయాలనే ఆయన ఆలోచనతో స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

ప్రజల సమస్యలపై నిరంతరం స్పందన!

జర్నలిస్టుగా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, స్థానిక సమస్యలకు పరిష్కారం లభించేలా కృషి చేయడం గౌస్ తన బాధ్యతగా భావిస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. సామాన్య ప్రజల ఇబ్బందులను గుర్తించి, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. అన్ని పార్టీల నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా





ఆయన గుర్తింపు పొందారని మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు.

జర్నలిజం నుంచి ప్రజా సేవ వైపు!

ప్రజా సమస్యలను వార్తల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో పాటు, ప్రత్యక్షంగా ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ రంగంలోకి రావాలని గౌస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి అవసరాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన లక్ష్యమని ఆయన భావిస్తున్నట్లు అనుచరులు చెబుతున్నారు.

ఎంపీటీసీ బరిలో గౌస్.. స్థానికంగా ఆసక్తికర చర్చ!

గోనెగండ్ల మండల కేంద్రంలోని 4, 5వ ఎంపీటీసీ స్థానాలకు



సంబంధించి ఎన్నికల సమీకరణాలు, రిజర్వేషన్లు, అభ్యర్థుల ఎంపికపై చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో గౌస్ రాజకీయ అడుగులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన పోటీ చేసే స్థానం, అభ్యర్థిత్వంపై స్పష్టత రావాల్సి ఉంది. గౌస్‌కు ఉన్న ప్రజా పరిచయాలు, వివిధ వర్గాలతో ఉన్న సంబంధాలు ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న గౌస్ రాజకీయ ప్రయాణం ఎలా ఉండబోతోంది? రాబోయే ఎన్నికల్లో ఆయన ఎలాంటి ప్రభావం చూపుతారు? అన్నది వేచి చూడాలి.

అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

పోలీసు అధికారులకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు





కర్నూలు క్రైమ్, అక్టోబర్ 16 (సీమకిరణం న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కర్నూలు జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా సి. బెళగల్ మండలం పోలకల్ గ్రామంలోని అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పోలకల్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ, అక్కడి భద్రతా ఏర్పాట్లు, రూట్ మ్యాప్, పోలీసు బందోబస్తుపై అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో భద్రతను





పటిష్టం చేయాలని ఆదేశించారు.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైన పోలీసు బలగాలను అందుబాటులో ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ చేపట్టడంతో



పాటు రూట్ మార్చ్‌లు నిర్వహించి ప్రజల్లో భద్రతపై భరోసా కల్పించాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిఘా ఉంచి, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టం చేశారు.

ఓటర్లకు భద్రత కల్పించాలి

ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో కోడుమూరు సీఐ తబ్రేజ్, సి. బెళగల్ ఎస్ఐ వేణుగోపాల రాజు, గూడూరు ఎస్ఐ రాజా కుళాయప్ప పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com